

## రైల్వే కార్మికుల హక్కులకై పోరాడుతాము

**సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ శంకర్ రావు**

**కార్మికుల డిమాండ్లను నెరవేర్చేవరకు పోరాటం ఆపేది లేదు**

**సికిందరాబాద్ డివిజన్ సెక్రటరీ పీ. రవీందర్**

**మాజ్దూర్ యూనియన్ లోకి కొనసాగుతున్న వలసలు.**

**ఎరుపెక్కిన కాజిపేట.**

వరంగల్/కాజీపేట వాయిస్ టుడే: నవంబర్ 27: రైల్వే కార్మికుల హక్కులకై ఎర్ర ఎండా నీడన కలిసికట్టుగా పోరాడుతామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కామ్రేడ్ శంకర్ రావు అన్నారు. బుధవారం నాడు కాజీపేటలో మజ్దూర్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ ఆధ్వర్యంలో జూరాల సెక్రెటరీ శంకర్రావు సమక్షంలో పెద్ద సంఖ్యలో సంఘ ఇతర సంఘాల నాయకులు మజ్దూర్ యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రెటరీ పి.రవీందర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను నెరవేర్చేవరకు పోరాటం ఆపేది లేదనీ అన్నారు. మజ్దూర్ యూనియన్ లోకి కొనసాగుతున్న వలసలు కొనసాగుతున్నాయి బుధవారం నాడు మూకుమ్మడిగా ఎలక్ట్రిక్ లోకో షెడ్ కాజిపేట బ్రాంచి ఉద్యోగ సంఘ్ నుండి పలువురు మాజ్దూర్ యూనియన్ లో కామ్రేడ్ డాక్టర్ శంకర్ రావు సమక్షంలో చేరారు. అనంతరం రైల్వే కార్మికులు మాజీ ఆఫీసు బేరర్స్ మరియు సంఘ్ నుండి మాజ్దూర్ యూనియన్ లోకి వచ్చిన ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి శంకర్ రావు, రవీందర్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనితో కాజీపేట పట్టణం అంతా ఎరుపెక్కి మాజ్దూర్ యూనియన్ జిందాబాద్ అనే నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమాల్లో సికిందరాబాద్ డివిజన్ కి చెందిన పలు బ్రాంచీల నాయకులు. రైల్వే కార్మికులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**–తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి**

తొర్రూరు, నవంబర్ 27 వాయిస్ టుడే :రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల, వెంకటాచారి,సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్, ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సిసి వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు,వెలుగు సంతోష్, సెంటర్ ఇంచార్జ్ లు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ హాస్పిటల్ వైద్యుడిపై కేసు నమోదు చేయాలి

**అపెండిక్స్ ఆపరేషన్ వికటించిన (సికల్ పర్ఫొరేషన్) విషయం చెప్పకుండా నిర్లక్ష్యం చేసిన వైద్యుడు**

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తరాల సందీప్ డిమాండ్**



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 27: హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ లో జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి సర్జన్ నళిన్ కృష్ణ , హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తరాల సందీప్ డిమాండ్ చేశారు. జర్నలిస్టు కృష్ణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తరాల సందీప్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంధన్ హాస్పిటల్ వైద్యుడు సర్జన్ నళిన్ కృష్ణ నిర్వాకం వల్లే జర్నలిస్టు కృష్ణ ప్రాణాపాయ స్థితికి వెళ్లి నెలలపాటు మంచానికి పరిమితం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది 21 జూలైన చేసిన అపెండిక్స్ ఆపరేషన్ వికటించిన (సికల్ పర్ఫొరేషన్) విషయం చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే జర్నలిస్టు కృష్ణకు ఆ పరిస్థితి వచ్చిందని అన్నారు. కావున అధికారులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మీద త్వరగా స్పందించి విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి

**జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.**

**జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్‌కు వినతి**



తొర్రూరు, నవంబర్ 27 వాయిస్ టుడే : గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**– ఎస్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్**

వాయిస్ టుడే తొర్రూరు నవంబర్ 27: ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని స్థానిక హైస్కూల్లో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి అధ్యక్షతన నిర్వహించిన ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్, విధానాన్ని మార్చి ఆన్ లైన్ లో ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్మకాండము చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాక్టో పక్షాన బలపరిచామని కావున ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శి జి. యాకుబ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గుంటుక యాకయ్య, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, జి.శ్రీనివాస్, సిహెచ్. రమేష్, హరికృష్ణ చారి, ప్రభాకర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మజ్దూర్ యూనియన్‌ను గెలిపించండి: కామ్రేడ్ శంకర్ రావు

హనుమకొండ, వాయిస్ టుడే: త్వరలో జరగనున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ ను గెలిపించాలని రైల్వే కార్మికులను మజ్దూర్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మజ్దూర్ యూనియన్ టెక్నికల్ బ్రాంచ్ సెక్రెటరీ సమ్మయ్య, చైర్మన్ రాజు ఆధ్వర్యంలో కాజీపేట TRD బిల్డింగ్ కాంప్లెక్స్ నందు ట్రేడ్ యూనియన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు, ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, డివిజనల్ సెక్రెటరీ రవీందర్ రావు మాట్లాడుతూ.. రైల్వే కార్మికులు అంత ఐకమత్యంగా మజ్దూర్ యూనియన్ అధిక మొత్తంలో ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన మజ్దూర్ యూనియన్ తోనే సాధ్యం అని, ప్రత్యర్థి సంఘాలు ఏనాడూ కుడా కార్మికుల కోసం కొట్లాడిన చరిత్ర లేదని అన్నారు. నిస్వార్థం కార్మికుల కోసం కొట్లాడే మజ్దూర్ యూనియన్ ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఖాజ బాబా, ADS సిసియాస్, ప్రెసిడెంట్ చిలుకు స్వామి, ADS నాగలక్ష్మి, కోశాధికారి నర్సింహా రెడ్డి, ZWC సభ్యులు బచ్చలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉద్యోగ పరీక్షలో మెరిసిన రతన్



వైరా: టీజీపీఎస్సీ ప్రకటించిన ఫుడ్ సెక్యూరిటీ ఆఫీసర్(ఆహార భద్రత అధికారి) ఫలితాల్లో వైరా ఎక్సైజ్ శాఖ ఎస్సై నల్లాల రతన్‌ప్రసాద్‌రెడ్డి ప్రతిభ చాటుకున్నారు. 2022, నవంబర్‌లో రాతపరీక్ష నిర్వహించగా తాజాగా వెలువడిన ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించారు. ఇప్పటికే ఆయన ప్రభుత్వ సర్వీసులో ఉన్నారు. **వెటర్నరీ కోర్సుతో...** రతన్‌ప్రసాద్‌రెడ్డి స్వస్థలం హనుమకొండ. తల్లిదండ్రులు రాజిరెడ్డి, సులోచన, భార్య మౌనారెడ్డి, కుమారుడు రోవన్. తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు. పదేళ్ల క్రితం వెటర్నరీ సైన్సు కోర్సులో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం ప్రైవేటు కంపెనీ అనుబంధంగా వెటర్నరీ డాక్టర్‌గా పని చేశారు. 2016లో గ్రూపు-2 పరీక్ష రాయగా 2020లో ఫలితాలు వెలువడి ఎక్సైజ్ శాఖ ఎస్సైగా తొలి పోస్టింగ్ భద్రాచలంలో చేసి ఎనిమిది నెలల క్రితమే బదిలీపై వైరా వచ్చారు. ఉన్నత కొలువే లక్ష్యంగా పెట్టుకున్న ఆయన అదేస్థాయి ఉద్యోగం కోసం అన్వేషణ మాత్రం ఆపలేదు. మరింత ఉన్నతమైన కొలువు సాధించి తల్లిదండ్రుల కల నెరవేర్చాలనే పట్టుదలను కొనసాగించి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూనే ఉన్నాడు. తాజాగా వెలువడిన ఆహార భద్రత అధికారి ఫలితాల్లో చార్మినార్ జోన్‌లో కొలువుకు ఎంపికయ్యాడు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ, వాయిస్ టుడే: భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించిన వివరాలను సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులకు సంబంధించి సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించి సర్వే చేసి దేనికి ఎంత ఖర్చవుతుందనే వాస్తవ అంచనాలను తయారు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పూడిక తీసిన మట్టిని డంపింగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. చెరువు మట్టి కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కుడా అధికారులు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సీఈ అశోక్ కుమార్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సీతారాం, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రైల్వే జేఏసీ బృందం

**అమ్మవారి కరుణకటాక్షాలతో ప్రధాని కోచ్ ఫ్యాక్టరీ ప్రకటన**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి చీర సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాజీపేటలో నెలకొల్పబడుతున్న రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మరియు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టుటకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ కు వచ్చినప్పుడు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం ప్రజాసభ వేదిక ద్వారా వర్చువల్ గా కాజీపేట రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపన చేయడం జరిగిందని వారు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజల 40 సంవత్సరాల ఆకాంక్ష అయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కొరకు చేసిన పోరాటంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ చేసి కీలకపాత్ర పోషించిందని వారు తెలిపారు. జేఏసీ పోరాటాలు, నిరాహార దీక్షలు, నిరసనలు, చేయడంపై కరుణించిన భద్రకాళి అమ్మవారు ఆశీర్వచనాలతో అమ్మవారే దేశ ప్రధానమంత్రిని రప్పించి శంకుస్థాపన చేయించడానికి పునుకుందనే భావిస్తూ మనకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రకటన చేసే విధంగా ఆమె కరుణాకటాక్షాలతో జరిగిందని ఆశించినట్టు వారు పేర్కొన్నారు. బుధవారం భద్రకాళి అమ్మవారికి చీర సారె సమర్పించి తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ బృందం అమ్మవారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మరియు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు ఎలాంటి ఆటంకాలు జరుగకుండా ఉండాలని.. కాజీపేట రైల్వే డివిజన్ కోసం రైల్వే అధికారులు త్వరగతిగా DPR సిద్ధం చేసి రైల్వే శాఖకు పంపిస్తారని ఆకాంక్షిస్తూ భద్రకాళి అమ్మవారిని వేడుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసి కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, కోకన్వీనర్ లు భాస్కర్, అనుమాల శ్రీనివాస్, రవీందర్, మహేష్, రమేష్, బిజ్జ శివ ప్రసాద్, వైస్ చైర్మన్ లు గుర్రపు సుధాకర్ రావు, మాధవరావు, సంపత్, రవీందర్, నాగపురి రాజయ్య, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.